సిరిసిల్ల రూరల్: జిల్లెల్లలో ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రజాప్రతినిధులు

ఎల్లారెడ్డిపేట: కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు

కోనరావుపేట: కొలనూర్ గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ అరుణ

వినోదన్నను ఆశీర్వదించండి

- కారు గుర్తుకే ఓటేసి భారీ మెజార్టీ అందించండి
- పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం

లోక్‌సభ ఎన్నికల్లో కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను ఆశీర్వదించాలని.. కారు గుర్తుకే ఓటేసి భారీ మెజార్టీ అందించాలని పార్టీ శ్రేణులు శనివారం పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ ప్రాంత సమస్యలపై అవగాహన కలిగిన ఉద్యమ నాయకుడు, ప్రశ్నించే గొంతుకు అయిన వినోదన్నను పార్లమెంట్‌కు పంపుదామని వారు పిలుపునిచ్చారు.


గంభీరావుపేట: వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, నాయకులు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 27: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శనివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మండల కేంద్రంలో ప్రచారం చేయగా, పలు గ్రామాల్లో మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు కొండ రమేశ్‌గౌడ్, అందె సుభాష్, గుళ్లపల్లి నర్సింహారెడ్డి ఇంటింటా తిరిగి ఓట్లు అభ్యర్థించారు.

మోసపోతే గోసపడుతం: కొండూరి

గంభీరావుపేట, ఏప్రిల్ 27: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే తిరిగి మనం పదేండ్ల కిందటి గోసపడక తప్పదని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఆవిర్భావ కార్యక్రమానికి కొండూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. తర్వాత బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. 23ఏండ్ల కిందట పిడికెడు మందితో ఉద్యమ పార్టీగా పురుడు పోసుకుని, నేడు మహా సముద్రంలా కార్యకర్తలతో బీఆర్ఎస్ ముందుకు సాగుతుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ అబద్ధపు హామీలతో అధికారం కోసం పాకులాడుతున్నాయని కొండూరి విమర్శించారు. వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు అహ్మద్, వైస్ ఎంపీపీ దోసల లత, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, కమ్మరి రాజారాం, వెంకటియాదవ్, గంధ్యాడపు రాజు, ఎర్ర రామాంజగౌడ్, ఎడబోయిన రాజు, మారవేని కృష్ణమూర్తియాదవ్, వహీద్, గడ్డి హరీశ్, శ్రీకాంత్‌రెడ్డి, లింగంయాదవ్, ఎగదండి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పెద్ద మనసుతో పట్టంకట్టండి: చిక్కాల

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 27: కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌ను పెద్ద మనసుతో ఆశీర్వదించి పట్టంకట్టాలని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పిలుపునిచ్చారు. తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలో శనివారం ఉపాధి పనులు చేస్తున్న ప్రాంతానికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, స్థానిక నేతలతో కలిసి ఓట్లు అభ్యర్థించారు. విద్యావంతుడు, న్యాయవాది అయిన వినోద్‌కుమార్‌ను గెలిపిస్తేనే పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇక్కడ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, పీఏసీఎస్ చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, నాయకులు సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, కోడి అంతయ్య, మాట్ల మధు, అబ్బాడి తిరుపతిరెడ్డి, అబ్బాడి అనిల్‌రెడ్డి, పడిగెల రాజు, సద్ద రోజా, రామలక్ష్మి, ఎండీ తాజొద్దీన్, తదితరులు ఉన్నారు.

వినోద్‌కుమార్‌తోనే అభివృద్ధి

రుద్రంగి, ఏప్రిల్ 27: కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌తోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ గంగం స్వరూపారాణి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఒకటో వార్డులో ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీగా బండి సంజయ్ ఈ ఐదేండ్లలో చేసిందేమీ లేదన్నారు. ఆరు గ్యారెంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, వంద రోజులు దాటిన పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేశ్, మంచె రాజేశం, చెప్యాల గణేశ్, మాడిశెట్టి ఆనందం, గొల్లెం నర్సింగ్, తలారి నర్సయ్య, బాబా, దయ్యాల నారాయణ, కాదాసు లక్ష్మణ్, సింగారపు గంగాధర్, మల్లేశం, నరేశ్, మోహన్ పాల్గొన్నారు.

వినోద్‌కుమార్‌ను గెలిపించాలి

కోనరావుపేట, ఏప్రిల్ 27: కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ కోరారు. వినోద్‌కుమార్‌కు మద్దతుగా శనివారం ఆమె పార్టీ శ్రేణులతో కలిసి కొలనూర్‌లో ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీ అందించాలని కోరారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సింగిల్ విండో చైర్మన్లు రామ్మోహన్‌రావు, నర్సయ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, యువజన విభాగం మండలాధ్యక్షుడు ముష్కం జీవన్‌గౌడ్, నాయకులు తాళ్లపల్లి సతీష్‌గౌడ్, గంగసాని రమణారెడ్డి, పవన్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

రుద్రంగి: వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఎంపీపీ, నాయకులు

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

సిరిసిల్ల టౌన్: తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పక్కన నాయకులు

సిరిసిల్ల టౌన్/ముస్తాబాద్/బోయినపల్లి/ఇల్లంతకుంట/గంభీరావుపేట, ఏప్రిల్ 27: జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పల్లెపట్టణాల్లో పార్టీ జెండాలను నాయకులు ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలో పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో తెలంగాణ విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకలలో జిందం చక్రపాణి గులాబీ జెండాను ఆవిష్కరించి, పార్టీ శ్రేణులకు ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పార్టీ జెండావిష్కరించి, మాట్లాడారు. కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు జరిగాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్తా సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చేసిన పార్టీగా పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెన్నంటి నిలిచిన నాయకుడు వినోద్‌కుమార్‌ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, నాయకులు మ్యాన రవి, సత్తార్, ఒజ్జల అగ్గిరాములు పాల్గొన్నారు.

ముస్తాబాద్‌లో..

ముస్తాబాద్ మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు గులాబీ జెండాను ఎగురవేసి, స్వీట్లు పంచారు. లోక్‌సభ ఎన్నికల్లో వినోదన్న గెలుపు కోసం ప్రతి కార్యకర్తా అంకితభావంతో పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, సీనియర్ నాయకులు కల్వకుంట్ల గోపాల్‌రావు, అక్కరాజు శ్రీనివాస్, ఎద్దండి నరసింహారెడ్డి, గాండ్ల సుమతి, చీటి వెంకటనర్సింగరావు, సర్వర్‌పాషా, గూడూరి భరత్, నల్ల నర్సయ్య, గాడిచెర్ల దేవయ్య, విశ్వనాథం, వెంకన్న, కంచం నరసింహులు, శీలం స్వామి, సుధాకర్, రాజు, సతీశ్, భిక్షపతి, శేరయ్య, వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

బోయినపల్లిలో ..

బోయినపల్లి మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద మండలాధ్యక్షుడు కొండయ్య గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ లచ్చిరెడ్డి, నాయకులు రవి, రమేశ్, శంకర్, తదితరులు ఉన్నారు.

గంభీరావుపేటలో..

గంభీరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలకు నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. తర్వాత బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు.

ఇల్లంతకుంటలో..

ఇల్లంతకుంట మండల ప్రజలకు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు ఉత్సాహంతో పని చేసి లోక్‌సభ ఎన్నికల్లో కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

గంభీరావుపేట: పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

ముస్తాబాద్: మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, నాయకులు

బోయినపల్లి: గులాబీ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొండయ్య

నేడు నృత్య అధ్యాపకులకు సన్మానం

వేములవాడ టౌన్, ఏప్రిల్ 27: ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భంగా ఈనెల 29న వేములవాడ పట్టణంలోని నృత్య కళానికేతన్ సంస్థ కార్యాలయంలో జిల్లాలోని నృత్య అధ్యాపకులను సన్మానించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు ఎల్ల పోశెట్టి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రహీతలను నృత్య కళానికేతన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు.

రోడ్డుపై వడ్లు పోసినందుకు కేసు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 27: రోడ్డుపై ధాన్యం పోసి ప్రమాదానికి కారణమైన కిష్టూనాయక్‌తండాకు చెందిన భూక్యా నరేశ్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. రాజన్నపేటకు చెందిన ఎరుపుల రాములు గొల్లపల్లి నుంచి రాజన్నపేటకు శుక్రవారం రాత్రి వెళ్తున్న క్రమంలో చీకట్లో ధాన్యం కుప్పను ఢీకొట్టడంతో గాయపడ్డాడు. రాములు భార్య స్వప్న ఠాణాలో ఫిర్యాదు చేయగా, సీఐ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. తాజాగా శనివారం రాత్రి మల్లారెడ్డిపేటకు చెందిన గాజులపల్లి రాజనర్సు గొల్లపల్లి నుంచి మల్లారెడ్డిపేట వెళ్తున్న క్రమంలో బొప్పాపూర్-కోరుట్లపేట శివారులో రోడ్డుపై ఉన్న ధాన్యాన్ని తప్పించబోయి ఎదురుగా వస్తున్న హార్వెస్టర్‌ను ఢీకొన్నాడు. ఈ క్రమంలో తీవ్రంగా గాయపడగా, స్థానికులు మండల కేంద్రంలోని ఓ దవాఖానకు తరలించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వీర్నపల్లి, ఏప్రిల్27: బావుసింగ్‌నాయక్ తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బానోత్ బాలరాజు ఇటీవల ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి జారిపడగా చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడొద్దు.. పార్టీపరంగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట జడ్పీటీసీ గుగులోత్ కళావతి, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్‌నాయక్, బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు సామల్ల దేవరాజు, నేతలు భాస్కర్, రవి, రమేశ్, తదితరులు ఉన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

వేములవాడ రూరల్, ఏప్రిల్ 27: తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని వేములవాడ ఎంపీపీ బూర వజ్రమ్మ పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అధికారులు తమ నివేదికను వెల్లడించారు. అనంతరం పలు అంశాలపై చర్చించగా, గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటివరకు ఎలాంటి సమస్యలేదని, రానున్న రోజుల్లో తాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్‌రావు, ఎంపీడీవో మల్హోత్రా, ఎంపీటీసీ ఆర్ సీరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు నియోజకవర్గ బూత్ కమిటీలతో సమావేశం

- హాజరుకానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వేములవాడ, ఏప్రిల్27: లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు, బూత్ కమిటీల సభ్యులకు నిర్దేశం చేందుకు ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వేములవాడ వస్తున్నారని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని మొదటి బైపాస్ రహదారిలోని మహారాజా ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గ స్థాయిలోని 260బూత్ కమిటీల సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 11గంటలకు జరిగే ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్, బీజేపీని నమ్మవద్దు

- ప్రజలు ఆలోచించి ఓటేయండి
- మాజీ మంత్రి వేములప్రశాంత్‌రెడ్డి విజ్ఞప్తి
- మానాలలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గోవర్ధన్‌కు మద్దతుగా ప్రచారం

మానాలలో మాట్లాడుతున్న మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

రుద్రంగి, ఏప్రిల్ 27: కాంగ్రెస్, బీజేపీని ప్రజలు నమ్మి మోసపోవద్దని.. ఆలోచించి లోక్‌సభ ఎన్నికల్లో ఓటేయాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన రుద్రంగి మండలం మానాలలో నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరు గ్యారెంటీల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ₹2లక్షల పంట రుణం మాఫీ చేస్తామని, మహాలక్ష్మీ పథకంలో భాగంగా ₹2,500 ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. ఎంపీ ధర్మపురి అర్వింద్ ఐదేండ్లుగా నిజామాబాద్ జిల్లాకు చేసిందేమి లేదన్నారు. పసుపు బోర్డు తీసుకువస్తామని బాండ్ పేపర్ రాసి ఇచ్చిన అర్వింద్.. ప్రస్తుతం దాని ఊసెత్తడం లేదన్నారు. అనంతరం మానాలలో తిక్క భూమయ్య-నాగలక్ష్మి దంపతుల కూతురు వివాహం కాగా, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇక్కడ వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, మాజీ సర్పంచులు మోహన్, రాజు, గజన్‌లాల్, కమ్మర్‌పల్లి మాజీ వైస్ ఎంపీపీ బాదనవేని రాజారాం, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నాయిని రాజేశం, నాయకులు ఏలేటి చిన్నారెడ్డి, అంబర్‌సింగ్, రాందాస్, జూల భూమయ్య, కోడూరి రమేశ్, భూ మానాయక్, లక్కాకుల రమేశ్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

తాగునీటి సరఫరాకు పటిష్ట చర్యలు

నీటి లభ్యత వివరాలు తెలుసుకుంటున్న పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా

వేములవాడ రూరల్, ఏప్రిల్ 27: ప్రజలకు తాగునీటి ఇబ్బందుల్లేకుండా సమృద్ధిగా సరఫరా చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మిషన్ భగీరథ శాఖల ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పేర్కొన్నారు. శనివారం వేములవాడ మండలం రుద్రవరం, అగ్రహారంలోని ఇంటెక్‌వెల్, నీటి శుద్ధి కేంద్రాన్ని కలెక్టర్ అనురాగ్ జయంతి, మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం మిడ్‌మానేరులో 5.90టీఎంసీలు ఉండడంతో వేసవిలో మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. మిషన్ భగీరథ నీటి అవసరాలు, ప్రస్తుతం జలాశయంలో అందుబాటులో ఉన్న నీటి లభ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే అగ్రహారంలోని నీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శించి, అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ గౌతమిపూజారి, మిషన్ భగీరథ సీఈ అమరేంద్ర, ఎస్ఈ రవీందర్, ఈఈలు విజయ్‌కుమారి, జానకీ, శ్రీరాములు, తహసీల్దార్ మహేశ్, తదితరులు ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్ పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టరేట్, ఏప్రిల్ 27: జిల్లాలో ప్రశాంతంగా హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో హోమ్ ఓటింగ్ ద్వారా 233మంది వృద్ధులు, 51మంది దివ్యాంగులు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా 744మంది ఎన్నికల సిబ్బంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. మే 3నుంచి 8వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా, మే 3 నుంచి 6వరకు హోమ్ ఓటింగ్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. సిరిసిల్లలోని గీతానగర్ ప్రభుత్వ జడ్పీ హైస్కూల్, వేములవాడలోని న్యూలైబ్రరీ భవనంలో పోస్టల్ బ్యాలెట్ బూత్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ఆర్డీవోలు రమేశ్, రాజేశ్వర్, డీడబ్ల్యూవో లక్ష్మీరాజం, సీపీవో శ్రీనివాసచారి, తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై రివ్యూ

సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై కలెక్టర్ అనురాగ్ జయంతి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణుల ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ దవాఖానలో అధిక ప్రసవాలు జరిగేవిధంగా పనిచేయాలన్నారు. టీబీని ముందస్తుగా గుర్తిస్తే చికిత్స అందించి నయం చేయవచ్చన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా మహిళలకు క్యాన్సర్ పరీక్షలు, మెడికల్ క్యాంపుల ద్వారా దంత వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. డెంటల్, ఈఎన్‌టీ క్యాంపులు ఎక్కువ మంది సద్వినియోగం చేసుకునేలా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. వడదెబ్బ తగలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇక్కడ డీఎంహెచ్‌వో సుమన్‌మోహన్‌రావు, సూపరింటెండెంట్ సంతోష్, ఉప వైద్యాధికారులు రజిత, శ్రీరాములు ఉన్నారు.

760 లీటర్ల మద్యం సీజ్

తెలంగాణ చౌక్, ఏప్రిల్ 27: లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో ఉన్న బెల్టు షాపులపై దాడులు నిర్వహించి 760లీటర్ల మద్యాన్ని సీజ్ చేసినట్లు డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు 96 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయా కేసుల్లో ₹4,60,623 విలువగల్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పర్మిషన్ లేకుండా బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మంత్రి పొన్నంకు సన్మానం

వేములవాడ, ఏప్రిల్27: రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ఘనంగా సన్మానించారు. శనివారం పట్టణంలోని మున్నూరుకాపు సత్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు సందర్శించారు.


మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ శ్రీనివాస్, ఎమ్మెల్యే సత్యనారాయణతో కొండ దేవయ్య

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All

NAME CHANGE
★Salendri Anil S/o Mallesham H.No. 1-7-8, Ananthapally, Chandurthi Mandal, Rajanna Sircilla my surname was changed as Salendra Anil S/o Mallesham.
NTK-311294

NAME CHANGE
★Bojja Gattu Jyothi W/o Gattu Mohan H.No. 3-37, Ashireddypally, Chandurthi, Rajanna Sircilla Dist. My Name was changed as Gattu Jyothi, W/o Gattu Mohan
NTK-311292

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194